ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 17
సంచిక : 104
పేజీలు : 3

బుధవారం, డిసెంబర్ 31, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## 14 వేల 388 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-ప్రతి రోజు ఉదయం 6 నుంచి పంపిణీ**



**టీ మీడియా, డిసెంబర్ 30 , ఖమ్మం:**ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 14 వేల 388 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 10 వేల 88 మెట్రిక్ టన్నుల స్టాక్ వచ్చిందని, జిల్లాలో మరో 4300 మెట్రిక్ టన్నుల స్టాక్ రిజర్వ్ ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి కొరతలు లేవని తెలిపారు. మన జిల్లాలో ఇప్పటివరకు రైతులకు 18 వేల 982 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ వచ్చే వరకు ఆఫ్ లైన్ పద్ధతిలో రైతు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించి యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం

## వైకుంఠ రాముడిగా అనుగ్రహించిన భద్రాద్రి రామయ్య



**టీ మీడియా, డిసెంబర్ 30, భద్రాచలం**

దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు ఆధ్యాత్మిక వైభవోపేతంగా, భక్తుల హృదయాలను ఉప్పొంగించేలా ఘనంగా నిర్వహించబడ్డాయి. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించారు. వైకుంఠ రాముడిగా స్వామివారిని అలంకరించారు. ఉత్తర ద్వార దర్శనాన్ని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్లతో పాటు సాధారణ భక్తుల కోసం ఏర్పాటు చేసిన వివిధ సెక్టార్లలో భక్తులు శాంతియుతంగా వేడుకలను తిలకించారు. వేదపండితులు, స్థానాచార్యులు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించగా, అర్చకులు 108 ఒత్తులతో మహా హారతి నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వారం ద్వారా దర్శనం అనంతరం ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో భక్తిశ్రద్ధల మధ్య ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామివారు గరుడ వాహనరూపుడిగా శ్రీమహావిష్ణువు అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు విశేష ఆరాధనలు, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వేద పఠనం, గరుడ ప్రబంధాలు, ఇతిహాస పఠనం, శరణాగతి గజ్జగరుడ దండం, భక్తరామదాసు రచించిన దాశరథి శతక పఠనం నిర్వహించారు. వైకుంఠ రాముడికి అష్టోత్తర శత హారతిని భక్తిశ్రద్ధలతో సమర్పించారు. భక్తరామదాసు కాలం నుంచీ కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ మూలవి రాట్టులకు స్నపన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనం అనంతరం వైకుంఠరాముడు తిరువీధి సేవకు బయలుదేరారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అండాళ్ అమ్మవారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి, గజవాహనంపై సీతమ్మవారు, గరుడ వాహనంపై శ్రీ సీతారామచంద్రమూర్తుల తిరువీధి సేవ మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేద మంత్రోచ్చారణల మధ్య






శోభాయమానంగా సాగింది. రాపత్తు ఉత్సవాలతో వేడుకలు మరింత వైభవాన్ని సంతరించుకున్నాయి.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, ప్రతి సెక్టార్‌లో ఏర్పాట్ల పర్యవేక్షణకు జిల్లా అధికారులు, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ రోహిత్ రాజ్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ వేడుకకు భద్రాచలం, పినపాక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఐటీడీఏ పీఓ రాహుల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఏఎస్పీ విక్రాంత్ సింగ్, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ దొర తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు.

మిగతా 3లో

## నూతన సంవత్సర వేడుకలు

# సంతోషంగా జరుపుకుందాం

- **డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్‌లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు**
- **ఎస్పీ రోహిత్ రాజు**

**టీ మీడియా, డిసెంబర్ 30, కొత్తగూడెం**

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని ఎస్పీ రోహిత్ రాజు ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరుపున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించ బడుతాయని, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయినా సరే నిర్వహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్‌లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని, తగు చర్యలు తీసుకోవడం



జరుగుతుందని తెలిపారు.

మిగతా 3లో



## ప్రగతికి.. పొంగులేటి ‘శంకు’రవం

**-రాష్ట్రానికే ఈ మున్సిపాలిటీని మేలుబంతి**

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**టీ మీడియా, డిసెంబర్ 30, ఖమ్మం రూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని హంగులతో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన (రోల్ మోడల్) పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ఏదులాపురంలో పర్యటించి సుమారు

మిగతా 3లో

# జిల్లాలో యూరియా కొరత లేదు




## ప్రభుత్వ పాఠశాలలకు బల్లలు పంపిణీ

**టీ మీడియా, డిసెంబర్ 30 , పాల్వంచ :** నవ భారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్, పాల్వంచ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల సౌకర్యార్థం డెస్క్ (బల్లలు) బెంచీలను డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ %డ% జడ్పీ సీఈఓ, భద్రాద్రి కొత్తగూడెం బి.నాగలక్ష్మి చేతుల మీద మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వివిధ ప్రభుత్వ పాఠశాలలకు నవ భారత్ ఎనర్జీ అధించిన సహకారాల గురించి ప్రస్థావించారు. పలు ప్రభుత్వ పాఠశాలలకు సైన్స్ ప్రయోగ శాలలు, ప్రయోగ పరికరాలు అందించినట్లు తెలిపారు. అలాగే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాటానికి నైపుణ్యం గల ఉపాధ్యాయులను నియమించడం సంతోషదాయకం అన్నారు.

అలాగే విద్యార్థులకు ఉచిత ట్యూషన్ ఏర్పాటుతో పాటు 39 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరుగుదోడ్లు లేక ఇబ్బంది పడుతుంటే వారికి వాష్‌రూమ్స్, హ్యాండ్‌వాష్ సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సి.ఎస్. ఆర్, ఎం. జి. ఎం ప్రసాద్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో నవ లిమిటెడ్ చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలలకు 4,500 బల్లలను అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీరామ్మూర్తి, నవ భారత్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.వి.కే.ప్రసాద్, నవ భారత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.జ్యోతి, రాజేశ్వరరావు, రాజేశ్ పాల్గొన్నారు.




## అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు

**టీ మీడియా, డిసెంబర్ 30 , హైదరాబాద్:** రాష్ట్రంలోని పని చేస్తున్న జర్నలిస్టులకు జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల గడువును ప్రభుత్వం రెండు నెలలు పొడిగించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం సమాచార %డ% ప్రజాసంబంధాల శాఖ (%క్ష్మీడ్రాక్ష్మ%) ప్రత్యేక కమిషనర్ చి. ప్రియాంక ఉత్తర్వులు జారీ చేశారు.లిప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువు 2025 డిసెంబర్ 31తో ముగియనుండగా, లిజర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 2026 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28, 2026 వరకు రెండు నెలల పాటు గడువు పెంచుతున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.లిత్వరలోనే కొత్త అక్రిడిటేషన్ కార్డుల కోసం పని చేస్తున్న జర్నలిస్టులను ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేలా ఐ %డ% పీఆర్ శాఖ నోటిఫికేషన్ విడుదల చేయనుందని తెలిపారు. అప్పటి వరకు ప్రస్తుతం ఉన్న రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీల చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు అవసరమైన చర్యలు తీసుకుని, 2026 ఫిబ్రవరి 28 వరకు అక్రిడిటేషన్ కార్డుల గడువు కొనసాగించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ ఉత్తర్వుల ప్రతిని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్, ప్రాంతీయ సంయుక్త దర్శకులు, రాష్ట్రంలోని అన్ని జిల్లా పబ్లిక్ రిలేషన్ అధికారులకు సమాచారం అవసరమైన చర్యల కోసం పంపించారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్సై



**టీ.మీడియా,డిసెంబర్ 30, ఇనుగుర్తి:**న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై గంగారపు కరుణాకర్ హెచ్చరించారు.ఈ సందర్భంగా మండల ప్రజలకు ఆయన న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పారు.మద్యం సేవించి వాహనం నడపడం,వేగంగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం రేసింగ్ చేయడం పూర్తిగా నిషేధమన్నారు. రోడ్లపై గుమిగూడడం, రోడ్లను బ్లాక్ చేయడం,ట్రిపుల్ రైడింగ్,అధిక శబ్దంతో సంగీతం వినిపించడం నేరమని పేర్కొన్నారు.పబ్లిక్ రోడ్లు,ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్ట విరుద్ధమన్నారు. పోలీసులు ప్రత్యేక తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్‌లు, పట్రోలింగ్‌ను విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై వాహనాలు స్వాధీనం చేసి కేసులు నమోదు చేస్తామన్నారు.

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**టీ మీడియా, డిసెంబర్ 30 ,భద్రాద్రి కొత్తగూడెం:**జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యాసంగి పంటల సాగును దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో యూరియా సరఫరా చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు.ప్రస్తుత యాసంగి కాలంలో జిల్లాలో మొక్కజొన్న మరియు వరి ప్రధాన పంటలుగా సాగు అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో మొక్కజొన్న పంట 38,500 ఎకరాల్లో, వరి పంట 8,750 ఎకరాల్లో సాగు అయిందని వెల్లడించారు. వరి నాట్లు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, ఈ విస్తీర్ణం రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు.ఈ విస్తీర్ణానికి అనుగుణంగా జిల్లాలో యూరియా అవసరాన్ని అంచనా వేసి సరఫరా చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాకు మొత్తం 28,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవగా, అందులో 8,750 మెట్రిక్ టన్నులు ఇప్పటికే సరఫరా అయ్యాయని తలిపారు. ప్రస్తుతం జిల్లాలోని గోదాముల్లో 1,35,800 బస్తాల యూరియా నిల్వలు ఉన్నాయని, అదనంగా 1,51,200 బస్తాల యూరియా త్వరలో జిల్లాకు చేరుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కావున రైతులు ఎవరూ యూరియా కొరతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమున్న చోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (%ూాాజూ%) ద్వారా రైతులకు నిరంతరంగా యూరియా సరఫరా చేయనున్నట్లు తెలిపారు.రైతులు అవసరానికి మించి యూరియా ముందుగానే కొనుగోలు చేసి నిల్వ చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇలా చేయడం వలన ఇతర రైతుల్లో అనవసర ఆందోళన ఏర్పడే అవకాశం ఉందని అన్నారుజిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన ఎరువుల సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ కష్టం చేశారు.యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గడ్డి మందు తాగి కన్నుమూత



**టీ మీడియా, 30 ,నెల్లికుదురు:**గడ్డి మందు తాగి యువకుడు కన్నుమూసిన ఘటన నెల్లికుదురు మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మేచరాజు పల్లి గ్రామ కొత్త తండాకు చెందిన రమావతు రాకేష్(19) తన అవసరాల కోసం తండ్రి సంతోష్ ను ఈనెల 28న,రూ.1 లక్ష అడిగాడు. రేపు ఇస్తాను లే అన్నందుకు క్షణికావేశానికి గురై అదే రోజు పొలం వద్ద ఉన్న గడ్డి మందు తాగాడు. దీంతో 108 వాహనంలో చికిత్స కోసం వరంగల్ కు తరలించారు.ట్రీట్మెంట్ పొందుతూ ఈనెల 29 రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు రాకేష్ తండ్రి సంతోష్ ఫిర్యాదు తో ఎఫ్ఐఆర్ చేసినట్లు ఎస్సై తెలిపారు.



## హిందూ సమ్మేళన కరపత్రం విడుదల

**టీ.మీడియా,డిసెంబర్30,చింతూరు:**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్( ఆర్ఎస్ఎస్ ) ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వంద సంవత్సరాల నిరంతర కృషి, సఫల కార్యాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తు సాధన మార్గాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడమైందని, ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరై తమ ఐక్యతను చాటాలని, చింతూరులో జనవరి మూడో తేదీన జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వహణ సమితి లో కరపత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆ సమితి కరపత్రాన్ని స్థానిక విగ్నేశ్వర ఆలయంలో విడుదల చేశారు. శనివారం క్రికెట్ గ్రౌండ్లో ఈ కార్యక్రమం జరుగుతుందని విశిష్ట అతిథిగా పూర్వ జ్ఞానానంద సరస్వతి హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే ముఖ్య అతిథిగా గడ్డం రాంబాబు, మహిళా వర్తగా బొమ్మా రెడ్డి రమణి పాల్గొంటారని హిందు సమ్మేళన నిర్వాహణ కమిటీ తెలిపారు.



## న్యూ ఇయర్ మత్తులో డ్రైవింగ్ చేస్తే జైలే దారి

**-చింతూరు సి ఐ గోపాల కృష్ణ**

**టీ.మీడియా,డిసెంబర్30,చింతూరు:**నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని, కానీ ఆ ఆనందం ఇతరుల ప్రాణాలకు ప్రమాదంగా మారకూడదని జిల్లా యస్ పి అమిత్ బర్గర్ ,చింతూరు ఎ యస్ పి హేమంత్ ఐ పి యస్ ఆదేశాల మేరకు చింతూరు సిఐ గోపాల కృష్ణ ప్రజలకు కఠిన హెచ్చరిక జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎలాంటి సానుభూతి చూపకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. టూ వీలర్ పై ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తే కేసులు పెడతామన్నారు. అలాగే మితిమీరన వేగం తో ప్రయాణించరాదని, అలా ప్రయాణిస్తే కేసులు పెడతామన్నారు. ప్రతి సంవత్సరం న్యూ ఇయర్ వేడుకల సమయంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈసారి ముందస్తుగా చర్యలు చేపడుతున్నట్లు పోలీస్ శాఖ తెలిపింది. “సెలబ్రేషన్ కుటుంబంతో, సురక్షితంగా జరుపుకోవాలి. మత్తులో వాహనం నడిపితే నేరమే, శిక్ష తప్పదు.న్యూ ఇయర్ రాత్రి నుంచి జనవరి 1 వరకు మండల వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేపడతామని పోలీసులు వెల్లడించారు.డి జె లకు అనుమతి లేదని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే తక్షణమే అరెస్టు చేసి, కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు. మహిళలు, యువత, వృద్ధుల భద్రతే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా ముగియాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచిస్తున్నారు. మత్తు వద్దు %-% భద్రత ముద్దు అన్న సందేశాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని, పోలీస్ శాఖకు సహకరించాలని చింతూరు సి ఐ గోపాల కృష్ణ పేర్కొన్నారు.

## వైకుంఠ ఏకాదశి..ఆలయాల సందర్శన





**టి మీడియ డిసెంబర్ 30 నెల్లికుదురు:**శ్రీమహావిష్ణువును వైకుంఠ ద్వారం నుంచి దేవతా సమూహానికి దర్శన భాగ్యం పొందిన రోజు ముక్కోటి ఏకాదశిని మంగళవారం ఇనుగుర్తి నెల్లికుదురు మండలాలకు చెందిన ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఇనుకుర్తిలోని చారిత్రక శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వేద బ్రాహ్మణులు తిరునగరి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి 21 లీటర్ల ఆవు పాలు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకున్నారు.ఉత్తర ద్వార దర్శనం అందులో మూలవిరాట్ స్వామి దర్శన భాగ్యం కలగడం కేవలం ధర్మపురి తో పాటు చారిత్రక ఇనుగుర్తి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం లోనే జరగడం అదృష్టం,పూర్వజన్మ సుకృతమని అర్చకులు కృష్ణమాచార్యులు అన్నారు. నెల్లికుదురు మండలంలోని పలు దేవాలయాలలో భక్తులు పోటెత్తారు. మదనతుర్తి శ్రీ కోదండ రామాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి,వలబోజు వెంకటేశ్వర్లు,పయ్యావుల బిక్షం స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అర్చకునికి పట్టు వస్త్రాలు సమర్పించారు.



## నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్ ప్రారంభం

**టి మీడియా ,డిసెంబర్ 30,ఇనుగుర్తి:**మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా నర్సరీ పెంపకానికి మంగళవారం బ్యాగ్ ఫిల్లింగ్ కార్యక్రమాన్ని ఎంపీడీవో బండారి పార్థసారధి ఆ గ్రామ సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో,సర్పంచ్ మాట్లాడుతూ..మొక్కల పెంపకం కోసం ప్లాస్టిక్ సంచుల్లో ఎర్రమట్టి నింపే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. సారవంతమైన మట్టిని వాడుతూ సంచలలో అవసరమైన మేరకు నింపాలని చెప్పారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి గ్రామపంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ వితరణ

### డేవిడ్ పాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీజర్ బాక్స్

**టీ మీడియా, డిసెంబర్ 30, సింగరేణి (కారేపల్లి):**సింగరేణి గ్రామపంచాయతీలో డేవిడ్ పాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉపయోగపడే ఫ్రీజర్ బాక్స్‌ను సింగరేణి గ్రామ నివాసి పాస్టర్ డేవిడ్ పాల్ దంపతులు విరాళంగా అందజేశారు. గ్రామంలో అత్యవసర పరిస్థితులు, ప్రజారోగ్య అవసరాల దృష్ట్యా ఈ ఫ్రీజర్ బాక్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా డేవిడ్ పాల్ దంపతులు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధితో పాటు సమాజంలో వెనుకబడిన వర్గాలకు, ముఖ్యంగా అనాథ పిల్లలకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం డేవిడ్ పాల్ ఫౌండేషన్ లక్ష్యమన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ )ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, గ్రామపంచాయతీకి అందించిన ఈ సహాయం ప్రజలకు మేలు చేస్తుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నెహ్రూ కూడా పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సంక్షేమానికి దోహదపడే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మల్లెమడుగు పాఠశాల విద్యార్థులకు

## జీఎస్ఎస్ సంస్థ రగ్గులు, గిఫ్ట్ లు పంపిణీ

**టీ మీడియా, డిసెంబర్ 30, ఖమ్మం**

గ్రేస్ సర్వీస్ సొసైటీ తనికెళ్ళ ఆధ్వర్యంలో ఖమ్మం 60వ డివిజన్ రామన్నపేటలోని జెడ్పిహెచ్ఎస్ మల్లెమడుగు పాఠశాలలో 313 మంది విద్యార్థులకు రగ్గులు, గిఫ్ట్‌లు, బొమ్మలు అందజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సాంబమూర్తి, పిడి బి.కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ జిఎస్ఎస్ సంస్థ అధిపతి బిషప్ జాకోబు ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా అనేక లక్షల మందికి సహాయ సహకారాలు అందిస్తున్నారని, అలాగే ఈ సంస్థచే నడిపిస్తున్న గ్రేస్ ఆసుపత్రి తనికెళ్ళలో అతి తక్కువ ఖర్చుతో వైద్య సదుపాయాలు అందిస్తున్నారని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. టి.సహదేవ్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల సహకారంతో గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ద్వారా మొట్టమొదటి సారిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు అందరికీ రగ్గులు గిఫ్ట్స్ బొమ్మలు అందజేశారని, పాఠశాల ఉపాధ్యాయులు ముక్త హేమలత అమ్మాజీ సుధాకర్ సీనియర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఎస్ సంస్థ సభ్యులు యాసిన్, సుధాకర్ నిర్వాహకులు టి. జీవన్ పాల్గొన్నారు.



# యస్.బి.ఐ.టి. లో ముగిసిన ఏ.ఐ. శిక్షణా తరగతులు



**టీ మీడియా ,డిసెంబర్ 30, ఖమ్మం:**ఇన్ ఫోసిస్ ఫౌండేషన్, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన 12 రోజుల ఎంప్లాయిమెంట్ లింక్డ్ స్కిల్లింగ్ ప్రోగ్రాం మంగళవారంతో ముగిసిందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఎం.బి.ఎ. ఎం.సి.ఎ. విద్యార్థులకు ఈ కార్యక్రమంలో భాగంగా ఏ ఐ లైఫ్ అండ్ ఎంప్లాయబిలిటీ స్కిల్స్ శిక్షణను అందించామని తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించినట్లు తెలిపారు.తమ కళాశాలలోని పి.జి. కోర్సులైన ఎం.బి.ఏ., ఎం.సి.ఏ., ఎం.టెక్ లను ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షిస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్.) లో భాగంగా ఇన్ఫోసిస్, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ తమ కళాశాలను ఎంపిక చేసి తమ విద్యార్థులకు అత్యాధునిక టెక్నాలజీలపై ఉచితంగా శిక్షణను అందించటం తమకు గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా మ్యాజిక్ బస్ ఫౌండేషన్ తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు, తద్వారా రానున్న రోజులలో శిక్షణా కార్యక్రమాలు, ప్లేస్ మెంట్లకు సహకరిస్తారని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు.12 రోజుల ఈ శిక్షణా తరగతులతో విద్యార్థులు ఎ.ఐ. ప్రాంప్ట్ ఇంజనీరింగ్, చాట్ బాట్, రెజ్యూమ్ బిల్డింగ్. ఎ.ఐ. టూల్స్ వంటి వివిధ విభాగాలలో ప్రాక్టికల్ గా శిక్షణను పొందారని కళాశాల ప్రిన్సిపల్ డా।। జి.రాజ్ కుమార్ తెలిపారు. శిక్షణను ప్రతిరోజు క్విజ్, వ్యక్తిగత ప్రొఫైల్ తయారీ వంటి అంశాలు పొందుపరచడంతో విద్యార్థులు ఆసక్తి చూపించారని తెలిపారు. తమ విద్యార్థులకు శిక్షణను అందించిన మ్యాజిక్ బస్ ఫౌండేషన్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ రమేష్, సీనియర్ టెక్నికల్ ట్రైనర్ ప్రవీణ్ యాదవ్ తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా।। ఎ.వి.వి, శివ ప్రసాద్, ఎం. బీ. ఏ., ఏం. సి. ఏ విభాగ అధిపతులు డా।। పి. రామకృష్ణ, యస్. నాగమణి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా।। జి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





## ఎల్ఐజీ ప్లాట్ ధరలు తగ్గించాలి

### • సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్

**టీ మీడియా, డిసెంబర్ 30, ఖమ్మం**

ఖమ్మం నగరం శ్రీరాం హిల్స్ లోని ఎల్ఐజి ప్లాట్ కొనుగోలు ధర 11 లక్షల నుంచి 6 లక్షలకు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డికి సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ మాట్లాడుతూ మొత్తం 126 ప్లాట్లను కొనుగోలుకు హౌసింగ్ బోర్డు నోటిఫికేషన్ ఇచ్చిందని వెంటనే సవరణలు చేసి మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మరో నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్లాట్ ధర 11.25 లక్షలుగా ధర నిర్ణయం చేశారని, కానీ ఇంత ధర పెట్టి పేదలు, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసే పరిస్థితి లేదని తెలిపారు. అర్హులైన లబ్దిదారులకు ఇవి దక్కాలంటే వెంటనే ధర తగ్గించి కనీసం 6 లక్షలు ధర నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ఖమ్మం జిల్లా కలెక్టర్, మంత్రి, హౌసింగ్ అధికారులు ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల 10న జరిగే లాటరీ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎంఏ జబ్బర్, ఎస్కే మీరా సాహిబ్, ఉపేంద్ర, సిహెచ్ భద్రం తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లి తహసీల్దార్ సస్పెన్షన్

**టీ మీడియా, డిసెంబర్ 30, పెనుబల్లి**

ప్రభుత్వ భూమిని ప్రయివేటు వ్యక్తులకు పట్టా చేసిన నేపథ్యంలో తహసీల్దార్ సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయం నుండి తహసీల్దార్‌కు మంగళవారం సస్పెన్షన్ ఉత్తర్వులు అందాయి. మండలంలోని ముత్తగూడెం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిని ఆ గ్రామానికి చెందిన ప్రయివేటు వ్యక్తులకు పట్టా చేసిన వ్యవహారంలో సస్పెన్షన్ గురయ్యారు.

## న్యాయవాది దేవరపల్లి సుబ్రహ్మణ్యంకు ఘన సన్మానం

**టీ మీడియా, డిసెంబర్ 30, మధిర**

ప్రముఖ న్యాయవాది దేవరపల్లి సుబ్రహ్మణ్యం అడిషనల్ స్టాండింగ్ ప్రభుత్వ న్యాయవాది(కౌన్సిల్)గా నిమిత్తమైన సందర్భంగా మధిర ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర ప్రముఖ న్యాయవాదిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న దేవరపల్లి సుబ్రహ్మణ్యం మరెన్నో ఉన్నత పదవులను పొందాలని శుభాకాంక్షల ను తెలియజేశారు.

## ప్రగతికి.. పొంగులేటి

రూ. 61 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశారు.

### మౌలిక వసతులే లక్ష్యం

మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం చెరువు నాలాపై రూ. 20.25 లక్షలు, సాయి గణేష్ నగర్ ఎన్ఎస్పీ కాల్వపై రూ. 15.70 లక్షలతో నిర్మించనున్న కల్వర్టు పనులకు మంత్రి భూమిపూజ చేశారు. అనంతరం పోలేపల్లి డబుల్ బెడ్ రూం కాలనీలో రూ. 25 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ప్రతి వీధినీ సీమెంటు రోడ్డుగా మారుస్తామని, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

### అర్హులైన పేదలకు 'ఇందిరమ్మ' గూడు

ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. "ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. ప్రతి సోమవారం లబ్ధిదారులు కట్టుకున్న ఇంటి దశను బట్టి నేరుగా నిధులు జమ చేస్తున్నాం" అని వివరించారు. రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా వంటి హామీలను అమలు చేశామని గుర్తుచేశారు. అనంతరం పోలేపల్లి డబుల్ బెడ్ రూంల లబ్ధిదారులు 56 మందికి మంత్రి ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు

సైబర్ నేరగాళ్లు నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఫొటోలు, మెసేజ్‌లు వస్తే ఓపెన్ చేయొద్దన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమన్నారు. కేసులు నమోదు చేయడం, జైలు శిక్ష తప్పదు. ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్తుల ధ్వంశం చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు, న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు వాడితే కఠిన చర్యలు, మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసివేయాలన్నారు. ఈ అంశాలపై అతిక్రమించినా, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు. 2026 సంవత్సరంలో ప్రజలందరికీ ఎస్పీ రోహిత్ రాజు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

## విజయవంతం కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**టీ మీడియా, డిసెంబర్ 30, భద్రాచలం**

సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహించిన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు, ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు విజ యవంతంగా పూర్తయ్యాయని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్థ వంతమైన ఏర్పాట్లు చేయగలిగామని తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో సహకరించిన యంత్రాంగానికి, భ క్తులకు, పాత్రికేయులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

జిల్లాలో 82 ప్యాక్స్ కేంద్రాలు, 84 ప్రైవేట్ డీలర్ల ద్వారా యూరియా సరఫరా చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరత లేదని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ప్రతి కొనుగోలు కేంద్రం ద్వారా యూరియా అందిస్తున్నామని రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన మేర మాత్రమే యూరియా కొనుగోలు చేసి తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.